# మాధవరావుగారి పురుషప్రయత్నం.

యస్. వెంకుబాయమ్మ.

కమల పూలతోటలో వుంది. ఆమె ఇప్పటి ఫ్యాషన్‌గావుంది. ఎవరికోరకో యెదురుచూస్తోంది. అటు ఇటు చూచి అదిగో మాలీల వస్తున్నది. ఏమే యింత ఆలశ్యంచేశావు. ఏమివింతలు నేను వీధిలోకివెళ్ళడం వింతలు లేకపోవడం కూడానా! చూడూ- వింతచెప్పనా. ఏది-ఏది-చెప్పు— నేను వచ్చినప్పటినుండీ ఆలశ్యంగా వచ్చావని లెక్చెరు మొదలెట్టావు. నీమాటకెదురాడలేక వూరుకున్నాను. నీగది వెతికాను. ఎక్కడా కనుపించవేం. మామిడితోటలో చూశాను అక్కడా లేవు. కమలా కమలా అని కేకేశా పలకలేదు. ఆలోచించా తొందరలో పూలతోట మరచినాను. జ్ఞాపకంవచ్చి ఇక్కడకు వచ్చా. చెప్పనా వింత. ఎంతసేపైందే యీసోది మొదలుబెట్టి. ఇంకా చెప్పావుకావు. ఆవింత చెప్తావిను. కాకినాడలో నెరజాణఅనే పత్రిక వేస్తున్నారు. ఎక్కడచూచినా పేపర్లుపంచడమే ఇదే నావింత? ఇప్పుడుపత్రికలు వూరూరా వెలశాయి. ఇదివరకు పత్రికల్లాటిదికాదు. ఇది బొమ్మలుకంగావుండడం అనుకున్నావా యేమి. కథలు చాలా బాగుంటాయట. నీతినిబోధిస్తాయట, నవ్వు పుట్టిస్తాయట. నీవు మొన్నఅన్నావు కాదు. పత్రికలకు కథయేదైనా వ్రాస్తానని. అది ఏదో యిప్పుడు వ్రాసియివ్వు. తొందరగా వెళ్ళి మాకమల బహుకష్టపడి వ్రాసిందండి.అని ఎంతో పొగడిపొగడి పత్రికాధిపతులతో చెప్తూతా- అల్లాగైతే వ్రాశావిను. అమ్మో ఎంతదానవె. వ్రాసెనా- ఈమాటలు- చదువు.

మాధవరావుగార్కి ఒక చాదస్తం వుంది. దేవుడు దెయ్యంలేదు. పురుషప్రయత్నంచేస్తే నెరవేరదా అని. ఈయనభార్యా అమాయకురాలె కాని తంపులు పెట్టడానికి కయ్యమాడడానికి గడతేరింది. వారికి లేకలేక ఒకకుమార్తె కలిగింది. కమల అని పేరెట్టిరి. గారాబముగా పెంచుకొనుచుండిరి. కమలకు పెండ్లియీడువచ్చెను. తన అక్కగారి కుమారుడికిచ్చి పెళ్ళిచేయడానికి ఎంతో ప్రయత్నం చేసి వారియింటి చుట్టూ తిరిగి అక్కగారిని వప్పించాడు మాధవరావు. అంతా సిద్ధమయ్యేసరికి పెళ్లికుమారునకు టైఫాయిడ్డు జ్వరము వచ్చి వెళ్లిపోయినాడు పరలోకం. మాధవరావుగారు నిలువునా నీరయిపోయ్యారు. తనప్రయత్నం వృధాఅయిందని విచారించాడు. రావు భార్యా ఏమిటని వచ్చింది. ఏముంది. మాఅక్క కొడుకు పొయ్యాడట అయ్యో? పాపం నాకుయిష్టం లేనేలేదు. ఈ సంబంధం. సుబ్బమ్మగారికి కొడుక్కివ్వండి అంది భార్యా? పెళ్లి అయిపోయింది. కమల అత్తవారింటికి వెళ్లింది. వెళ్లిన కొద్దిరోజులలోనే మాధవరావుగారికి వుత్తరం వచ్చింది. కమల గర్భిణి అని, సంతోషించాడు. వూరిటికి తీసుకు

వద్దామని బైలుదేరాడు. వెళ్లి పంపమని సుబ్బమ్మగార్ని అడిగితే అబ్బాయిని అడగమన్నది. ఇప్పుడు పంప వీలు కాదన్నాడు అబ్బాయి. రావు బైలుదేరుతుండగా పొరుగింటి అవ్వగారు వచ్చి ఎవరు మీరన్నది, నేను కమల తండ్రిని, కమలను తీసుకపోవచ్చాను. అల్లుడు పంపలేదు. అన్నాడు రావు. అలాగా బాబూ! మీ అల్లుడు ఆయన తల్లి బహు చెడ్డవారు. నాయనా! మీ పిల్ల గనుక పడుతున్నది. యింతకోడంటకం ఎవరు పడుతారు. మీ అల్లుడి బుద్ధి మంచిది కాదు. అన్ని చెడుగుణాలె. మీ పిల్లను తీసుక వెళ్లు బాబు! అంది అవ్వ. ఇది మనస్సులో పెట్టుకొని వెళ్లి పోయాడు రావు.

ఒకరోజున మాధవరావు యోచనలో మునిగియున్నాడు. మరల ఉత్తరం వచ్చింది. చూస్తే అవ్వ చెప్పిందంతా నిజమైంది ఈ ఉత్తరం చూడగానే రాకపోతే విషం తాగిగాని నూతులోపడిగాని ప్రాణం విడుస్తానని వ్రాసింది కమల. వెళ్ళాడు రావు. మర్యాదగా అడిగాడు. మా అమ్మన క్కతె చేసుకోలేదు పంపనన్నాడు అల్లుడు. దెబ్బలాడి తీసుకవచ్చాడు. కమలను మళ్లీ పంపనని చెప్పాడు. వచ్చిన నెలకే కమలకు ఆడపిల్ల పుట్టింది. శైలా అని పేరు పెట్టుకున్నారు. ముద్దుగా మనమరాలిని పెంచారు. పదేళ్లు వచ్చాయి.

ఒకరోజున మాధవరావుగారు కూతురుతో ఈ విధంగా ఆలోచించారు. శైలకు వివాహం చేయను. నీకు పెళ్లి చేసి అనుభవించాను. శైలకు చదువు చెప్పుతాను కాలేజిలో థర్డుఫారంలో చేర్పిస్తా. అవును, నాకూ అదే అభిప్రాయం కూతురైనను కొడుకైనను అదే-ఉద్యోగం చేసి పెడుతుంది అన్నది కూతురు. శైలను కాలేజిలో చేర్పించాలని చూచాడు. ఇంకా చదువు చాలదన్నారు. బాగా చెప్పమన్నారు. ఈ కాలేజీ చదువు కష్టం కాశీ వెళ్లి శైలను చదివిస్తామని అనుకున్నారు.

మాధవరావుగారు కమల శైల కాశీప్రయాణం కట్టారు. శైల స్కూలుఫైనలులో చేరింది కాశీలో. క్రమంగా చదువుపూర్తి అవుతూంది తాతగార్కి సంతోషం ఎక్కువైంది. మంచిచదువుకున్నవాడు ఉద్యోగస్థుడు. "మీమనమరాలిని నాకివ్వండని అంటూవుండేవాడు. నీకేయివ్వాలని వుంది. చదువు అయ్యాక పెళ్ళిప్రయత్నం అంటూవుండేవారు తాతగారు. హఠాత్తుగా శైలాకు జ్వరము వచ్చింది. చనిపోయినది. తనప్రయత్నం చెడిపోయింది మనమరాలు చనిపోయిందని బెంగతో రావుగారు కాశీలో శరీరం చాలించారు. పాపం కమల కూతురు పోయి తండ్రి పోయి దుఃఖంతో గంగాప్రవేశం అయింది. మాధవరావుగారి పురుషప్రయత్నంకు దైవం అనుకూలించ లేదు తానొకటి తలిస్తే దైవం ఒకటి తలచాడన్నట్లైంది. విధి దాటు ఎవరితరం.